RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి109 పేజీలు 04 శుక్రవారం03 అక్టోబర్2025

## గిన్నిస్ రికార్డులకెక్కిన బెజవాడ దసరా కార్నివాల్

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన విజయవాడ దసరా కార్నివాల్-2025 గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం లభించింది. విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం (అక్టోబర్ 2) నిర్వహించిన విజయవాడ దసరా కార్నివాల్ లో అత్యధిక సంఖ్యలో డప్పు కళాకారులు ఒకే చోట ప్రదర్శన ఇచ్చారు. దీనితో ఈ కార్నివాల్ కు గిన్నిస్ బుక్ లో స్థానం లభించింది.




## దుర్గామాత నిజ్జనంలో ప్రమాదం



మన సాక్షి గొంతుక డెస్క్ మధ్యప్రదేశ్ ఉజ్జయినిలో విజయదశమి రోజు విషాదం చోటు చేసుకుంది. అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్లిన సందర్భంలో ట్రాక్టర్ బోల్తా పడింది.దుర్ఘటనలో 8మంది మృతి చెందారు. అమ్మవారి విగ్రహాన్ని చంబల్ నదిలో నిమజ్జనానికి తీసుకెళ్లిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది

## కొత్త టీచర్లతో హెూంమంత్రి దసరా పండుగ

మన సాక్షి గొంతుక డెస్క్ హెూంమంత్రి వంగలపూడి అనిత తన సొంత నియోజకవర్గం పాయకరావుపేటలో ఉద్యోగాలు సాధించిన టీచర్లతో పండుగ చేసుకున్నారు. వారితో తన పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.రాబోయే తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని గుర్తుచేశారు. కొత్త టీచర్లు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. పిల్లల విద్య కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని.. ఈ మెగా డీఎస్సీ ప్రక్రియలో 140 కోర్టు కేసులు ఎదురైనా, ప్రభుత్వం పట్టుదలగా ముందుకు సాగిందని వివరించారు





## మహాత్మాగాంధీ అంటే గుర్తొచ్చేది ఖద్దర్

మన సాక్షి గొంతుక డెస్క్ ఖాదీసంత గాంధీ ఆశయాలకు ప్రతీక అని సీఎం చంద్రబాబు అన్నారు.. మహాత్మాగాంధీ అంటే గుర్తొచ్చేది ఖద్దర్ అన్నారు.. స్వాతంత్రోద్యమ స్ఫూర్తి రాట్నమే అని గుర్తు చేశారు..తిండిపెట్టే రైతును గుర్తుపెట్టుకోవాలని లాల్ బహాదుర్ శాస్త్రి చెప్పినట్లు గుర్తు చేశారు



## భారీగా మావోయిస్టుల లొంగుబాటు

మన సాక్షి గొంతుక డెస్క్ చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 100 మందికిపైగా మావోయిస్టులు ఆయుధాలు వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు.బీజాపూర్ జిల్లాలోని పోలీసు, పారామిలటరీ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పూనా మర్గం అనే కార్యక్రమంలో భాగంగా వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు సమర్పించి లొంగిపోయారు

## కేంద్రీయ విద్యాలయాలు వచ్చేస్తున్నాయ్




మన సాక్షి గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాలకు మొత్తం 8 కొత్త కేంద్రీయ విద్యాలయాలు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రంలో కొత్తగా 4 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనుండటం శుభ పరిణామమని సీఎం చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లాలోని మంగళసముద్రం, బైరుగణిపల్లె, శ్రీకాకుళం జిల్లాలోని పలాస, అమరావతిలో శాఖమూరులో.. ఈ కొత్త విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. ఇక తెలంగాణలోనూ 4 కొత్త కేవీలు రానున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలు ఉండగా.. వీటికి తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా %-% జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా %-% నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

మన సాక్షి
గొంతుక
శుక్రవారం03 అక్టోబర్2025

# ఎల్కిచెరువు తండాలో దుర్గామాత వేలంపాటలో రూ.2 లక్షలు పైగా ఆదాయం





మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 02:మండలం ఎల్కిచెరువు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బోయ గుడిసెలో దుర్గామాత వార్షిక ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వేలంపాట ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా అమ్మవారి రాగి కలశం వేలం ప్రారంభమైంది. బోయ రామస్వామి రూ.4,000 కి ఈ కలశాన్ని సొంతం చేసుకున్నారు. అనంతరం అమ్మవారి గాజులను లింగమయ్య రూ.3,100 కి కొనుగోలు చేశారు.వేలంపాటలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన అమ్మవారి 10 చీరలు అత్యధికంగా రూ.1,93,713 కి అమ్ముడయ్యాయి. వీటిని నాగేష్, మహేందర్, తిరుమలేష్, శివకుమార్, ఆంజనేయులు, వెంకటేష్, చంద్రశేఖర్, ఉమాదేవి, శ్రీనివాసులు, శివకుమార్ వంటి భక్తులు కొనుగోలు చేశారు.మొత్తం మీద ఈ దుర్గామాత వేలంపాట ద్వారా రూ.2,00,813 (రెండు లక్షల ఎనిమిది వందల పదమూడు రూపాయలు) ఆదాయం లభించింది. గ్రామస్థులు, భక్తులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు.

# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు..



మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, శ్రీరామ విద్యానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ...కార్యక్రమం లో పాల్గొన్న పలు సంఘాల నాయకులు.మహాత్మ గాంధీ నూట యాభై ఆరోవా జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ నగర్ లోని మహాత్మ గాంధీ విగ్రహానికి శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు తెలంగాణ అవతరణ పత్రిక ఎడిటర్ పి. రామకృష్ణ కిషోర్ యాదవ్, ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి. స్వప్న మహేష్ పలు సంఘాల నాయకులు కలిసి పూల దండ లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు మాట్లాడినారు. ముందుగా అందరికి మహాత్మ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపినారు. ప్రపంచ శాంతి కోసం పరితపించారాని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు మహనీయులను ఆదర్శముగా తీసుకొని దేశానికి సేవలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కుష్కఐలయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్ కోశిక ఐలయ్య ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుష్క ఐలయ్య .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రంగారెడ్డి జన్మదిన సందర్భంగా కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యేకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరావు , వెంకటేష్ యాదవ్, మున్సిపాలిటీకి చెందిన కాలనీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్-సిపిఐ నేతల నివాళి



మన సాక్షి గొంతుకశంషాబాద్: గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్, సిపిఐ నాయకులు మహాత్మా గాంధీ స్మారక స్థలంలో నివాళులర్పించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ మాట్లాడుతూ, గాంధీ ఆలోచనలు ప్రజల జీవితాల్లో ప్రతిబింబించాలని గుర్తుచేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో నాయకులు నజీర్, దేవానంద్, గని భాయ్ ఇతర నేతలతో కలిసి పాల్గొని గాంధీ ఆలోచనల మహత్తును ప్రజలకు తెలియజేశారు.



# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిలకంటి శేఖర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన,విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిల్లకంటి శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజాసేవా పట్ల నిబద్ధత, అభివృద్ధి పట్ల కృషి,ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తోందని, మీకు సదా ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలగాలని,ప్రజల ఆశీర్వాదాలతో మరింత ఎత్తుకు చేరాలని కోరుకుంటూ, అలాగే మీ నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి మార్గంలోకొత్త శిఖరాలను అధిరోహిస్తుందని విశ్వసిస్తున్నామని అన్నారు.



# మణికంఠ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన బిల్లకంటి శేఖర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా గ్రీన్ ఫార్మాసిటీ పరిధిలోని మీర్ ఖాన్ పేట్ గ్రామంలో విజయదశమి పురస్కరించుకుని, గురువారం శ్రీ మణికంఠ రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీర్ ఖాన్ పెట గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంతమంతా పట్టణీకరణ పెరుగుతూ పెద్ద ఎత్తున అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్న తరుణంలో శ్రీ మణికంఠ రియల్ ఎస్టేట్ కార్యాలయం వంగూరి శ్రీశైలం యాదవ్ ప్రారంభించడం మంచి శుభ సూచకమని అన్నారు. రానున్న కాలంలో ఈ ప్రాంతం అభివృద్ధిలో ఈ రియల్ ఎస్టేట్ ఆఫీసు ఉపయోగపడుతూ అవసరమైన వాళ్లకి ప్లాట్లు, భూములు, కొనుగోలు, అమ్మకాలు జరుగుతుందని, దీనిని అందరు ఉపయోగించుకొని లబ్ధి చేకూర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిలకంటి, శేఖర్ రెడ్డి, గుండ్లపల్లి,ప్రవీణ్ రెడ్డి, కంబాలపల్లి మదనపాల్ రెడ్డి, చాపల శ్రీనివాస్ యాదవ్, అనిల్ యాదవ్, పొంగూరు వెంకటేష్ యాదవ్, సాటు శ్రీకాంత్ యాదవ్,కంబాలపల్లి కృష్ణ రెడ్డి, బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి, బూచి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సాట్ నరేష్ యాదవ్, పాల్గొన్నారు.



# షాద్ నగర్‌లో సాండి ఆల్ టీ ఐటమ్స్ స్టోర్ ప్రారంభోత్సవం




షాద్ నగర్. మన సాక్షి గొంతుకషాద్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో కొత్తగా ప్రారంభమైన సాండి ఆల్ టీ ఐటమ్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, యువత తక్కువ పెట్టుబడితో చిన్న వ్యాపారాలు ప్రారంభించి వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందించి వ్యాపారంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని సూచిస్తూ, టీ ఐటమ్స్ యజమాని ఆగిర్ సందీప్ గుప్తాకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రేటికల్ నందీశ్వర్, ఈశ్వర్ రాజు, ప్రేమలత యుగేందర్, బిఎస్ సుధీర్, అల్లోల శ్రీనివాస్ గౌడ్, నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, నక్కల వెంకటేష్ గౌడ్, ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రెడ్డి, దినేష్ సాగర్, అల్లాడ శేఖర్, సుధాకర్, సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమస్త విశ్వానికి శాంతి సందేశం బోధించిన జాతిపిత మహాత్మా గాంధీ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 2 మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన చేగుంట గ్రామపంచాయతీ ఈవో వెంకటేశం ఆయన మాట్లాడుతూ మహనీయుడు బాపూజీ అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను సమస్త విశ్వానికి శాంతిని ప్రసాదించిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని గురువారం మహాత్మ గాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహెూన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి పొంది ఆయన బాటలో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో, ఈవో వెంకటేశం, గ్రామ పంచాయతీ సిబ్బంది తలారి లింగం, దాదే రాములు, పాల్గొన్నారు

# 6 అంబులెన్స్‌ల ప్రారంభం

## పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డాక్టర్ రామ్ రాజ్ దసరా సందర్భంగా అంబులెన్స్ సేవలు ప్రారంభించిన వైనం





అంబులెన్స్ లను ఓపెనింగ్ సేసిన ఎమ్మెల్యే శంకరయ్య సారు

మన సాక్షి గొంతుక, షాద్‌నగర్ (రంగారెడ్డి జిల్లా): దసరా పండుగ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పేద ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలను అందించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు లీమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ సంయుక్తంగా 6 కొత్త అంబులెన్స్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం షాద్‌నగర్‌లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, "ఆపద సమయంలో పేద ప్రజలకు ఈ అంబులెన్స్‌లు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క పైసా ఖర్చు లేకుండా ఈ సేవలను వినియోగించుకోవచ్చు. పేదల ఆరోగ్య సంరక్షణ మెరుగుపరచడమే మా ప్రధాన లక్ష్యం," అని పేర్కొన్నారు.లీమ్స్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, "పేదలకు ఉచిత అంబులెన్స్‌ల సేవలు అందించడం, సౌకర్యవంతమైన అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం మా బాధ్యత. ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండగలరు," అని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డాక్టర్ రామ్ రాజ్‌కు అంబులెన్స్ సేవలకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హనుమాన్ టెంపుల్ ఆలయంలో సెమీ పూజ కార్యక్రమం





మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండ పరిశ్రమ ప్రాంతం గురువారం రోజు సాయంత్రం 8 గంటలకు హనుమాన్ టెంపుల్ ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు పూర్వకాలం నుంచి వచ్చే దసరా ఉత్సవాలు ఘనంగా చేస్తూ ఆలయ పూజారి రాంపల్లి మురళీధర్ శర్మ సంతోష్ శర్మ సందీప్ శర్మ ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ దసరా సెమి పూజ గౌతమ్ నగర్ ప్రాంత ప్రజలను ఆకర్షణగా ప్రతి ఒక్కరు జమ్మి చెట్టుకు పూజ తర్వాత చేతిలో అందరికీ ఇచ్చుకో పుచ్చుకోనే పూర్వకాలం నుండి వచ్చే సంప్రదాయమని ఎంతో వినయంగా.తీసుకునే మహిళలు ఎంతో ఆనందంగా జమ్మి చెట్టు ఆకు తెంపుకొని అందరికీ ఇచ్చి అందరికీ అందరికీ నమస్కారాలు అనుకుంటూ ఈ కార్యక్రమం పాల్గొన్న ఆలయ కమిటీ అధ్యక్షులు కొమురవెల్లి లింగమూర్తి కోశాధికారి కొమురవెల్లి లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి కొప్పుల రాజయ్య హరి సింగ్. . రామచంద్రం కమిటీ సభ్యులు మరి ఆ ప్రాంత ప్రజలతో ఎంతో ఆనందంగా జమ్మి ఆనందం పంచుకున్నారు

# కోదండ రామాలయంలో పల్లకి సేవ నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు





మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని పారిశ్రామ ప్రాంతంలో శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గ కుటుంబ సమేతంగా దసరా పండుగ సందర్భంగా రామగుండం శ్రీ కోదండరామాలయంలో నిర్వహించిన పల్లకి సేవ కార్యక్రమంలో ఘనంగా పాల్గొన్నారు. అనంతరం దసరా నవరాత్రి ప్రత్యేక వేడుకల భాగంగా వేదపండితులచే శమీ పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ దసరా పండుగ సత్యం-ధర్మం విజయంగా నిలుస్తుందని, భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడమే కాకుండా సాంప్రదాయ విలువలను తరతరాలకు చాటి చెప్పే వేదికగా నిలుస్తాయని అన్నారు. ప్రజలందరికీ దుర్గామాత, శ్రీరామచంద్రుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గట్ల రమేష్.. పెద్దెల్లి ప్రకాష్. ముస్తఫా భవాని భక్తులు.ఏసీపీ రమేష్ , సింగరేణి జీఎం లలిత్ కుమార్ , స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొని పండుగ ఉత్సవాలను విజయవంతం చేశారు...



## నూతనంగా నియమితులైన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి యువ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, విజయదశమి శుభాకాంక్షలు, నూతనంగా డిజిపి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మల్ రెడ్డి రంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్త కురుమ మంగమ్మ శివకుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి తురకయంజాల్:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం క్యాంప్ ఆఫీస్ లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్ ఖమ్మం ఇంచార్జ్ ,తుర్క యంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల జంగయ్య, శ్యామల, గుడ్ల అర్జున్, మాధురి ,కుమార్, శ్రీకాంత్, శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ సీఐ గేట్ ప్రాంతాన్ని చెందిన సినీ హీరో సాగర్ దుర్గా దేవి దర్శించుకున్నారు

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని పరిశ్రమ ప్రాంతం 14 డివిజన్ గురువారం రోజు ఆటో స్టాండ్ శరణం అన్న నవరాత్రులు దుర్గాదేవి దర్శించుకున్న సినీ హీరో సాగర్ జన్మస్థలం ఎఫ్సీఐ గేటు లక్ష్మీపురం అటువంటి గురువారం రోజు ఆ ప్రాంత ప్రజలకు సుపరిచితుడుగా అందరికి ఆప్యాయతగా భక్తులను మరి అక్కడ ప్రజలను పలకరించి దసరా శుభాకాంక్షలు దుర్గ మాత నవరాత్రుల సందర్భంగా డివిజన్ వచ్చి పూజా కార్యక్రమంలో కాంపల్లి రఘు ఆటో సది. అనిల్ పొన్నం విజయ గౌడ్ అఖిల్ పాల్గొన్న పూజారి అశోక్ శర్మ ఆధ్వర్యంలో పూజ నిర్వహించి సినీ హీరో సాగర్ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భక్తులు మరియు ప్రజలు ఎంతో ఆనందంగా దసరా నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపినారు

# అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీదలకు నిత్యవసర వస్తువులు





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా పట్టణంలోని రేండు కుటుంబాలకి దసరా పండుగ పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు గౌస్ బాబ బియ్యం యూసుఫ్ కూరగాయలు జానిపాష కిరాణం సరుకులు అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం రమణయ్య మాట్లాడుతూ అమీర్అలి ఫౌండేషన్ తరుపున రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకూ రంజాన్ కిట్ అందించటం దసరా సందర్భంగా నిరుపేద కుటుంబాలకి బియ్యం నిత్యావసర సరుకులు అందించటం జరుగుతుంది ప్రతి ఒక్కరు సేవా స్ఫూర్తి తో ముందుకు రావలని కొరారు.ఉపాధ్యాయులు ఏడుకొండలు మాట్లాడుతూ మనం పండుగ చేసుకునే సందర్భంలో మన చుట్టూ పక్కల ఉన్న నిరుపేద కుటుంబాలకు చిరు సహాయం చేద్దాం కులమతాల అతీతంగా మనం చేసే నిస్వార్థ సేవకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. అమీర్అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్అలి మాట్లాడుతూ నేను అని అగిపోకుండా మనం అని ముందుకు వచ్చి రేండు కుటుంబాలకి చిరు సహాయం అందించిన మిత్రులకి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో లింగారెడ్డి నక్కల మన సాక్షి గొంతుక రిఫోర్టర్.గౌస్ బాబ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్ మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 2 హైదరాబాద్ కేవలం 200 కోట్లు మాత్రమే చెల్లించడం దారుణం అని

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చెల్లించాల్సిన 8,000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలను తక్షణమే చెల్లించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

గురువారంనాడు ఆయన సూర్యాపేట లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు యల్లంల యాదగిరితో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తి అయినది కనీసం విద్యా వ్యవస్థకు సంబంధించిన ఫీజుబకాయిలు చెల్లించకపోవడం విచారకరమని, విద్యార్థుల ఫీజు బకాయిలు ఉండటం వల్ల కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దాంతో పై చదువులకు వెళ్లడం కష్టతరంగా మారిందని, అలాగే ఉద్యోగాలు చేయాల్సిన వారు కూడా ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారని గత ప్రభుత్వం బకాయిలు తీర్చలేక అనేక ఇబ్బందులకు గురిచేసిందని కనీసం ఈ ప్రభుత్వమైనా నిధులు విడుదల చేస్తారు అనుకుంటే ఆశలు అడియాశలు అయ్యాయని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కేంద్రాల్లో గురుకుల కళాశాలలు పాఠశాలలు నూతనంగా మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో పాఠశాలలో సీటు దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రభుత్వ కళాశాలకు గురుకుల కళాశాలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్రవ్యాప్తంగా అనేక బాలికల పాఠశాలలో కళాశాలలో మరుగుదొడ్డి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారని వారికి రక్షిత మంచినీరుతో పాటు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్కు గత పది సంవత్సరాలుగా కనీసం సున్నాలు కూడా వేయలేని దౌర్భాగ్యం ప్రభుత్వం గతంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిందని తక్షణమే ఈ ప్రభుత్వము జోక్యం చేసుకొని గురుకుల కళాశాలలో పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మహాత్మ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న నల్లగొండ ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలో ఘనంగా మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలు జరిగాయి ఇట్టి వేడుకల్లో నల్లగొండ జిల్లా మండల శాసనసభ్యులు కోటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ గాంధీ చూపించిన అహింస సత్యమార్గం మే శాశ్వత పరిష్కారమని ప్రేమ కలిగి ఉండాలని శాంతితోనే దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీ ఆలోచనలు తరతరాలకు స్ఫూర్తిగా ఉండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మిట్టపల్లి శివకుమార్, చీదల్ల లింగయ్య,చీదళ్ల మధు, నా గెండ్ల వెంకటరెడ్డి, ఈశ్వరయ్య,ఫర్టిలైజర్ రాంబాబు, సంతోష్ మధు,నాసరయ్య , శ్రీనివాసు ,దార కృష్ణయ్య కోమల్ల సైదులు,పాతనబోయిన సురేష్ ,పాతనబోయిన భాస్కర్,నల్లబోతు సైదులు ,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన.

# నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గం.పెద్దవూర మండలం,కేకే తండాకు చెందిన.టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,రమావత్ రవి తండ్రి,రమావత్ రూప్ల నాయక్ అనారోగ్యం కారణంతో మరణించడం జరిగింది.వారి నివాసంలోవారి కుటుంబ సభ్యులను పరామర్శించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి రమావత్ రుప్లా నాయక్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,రమావత్ రవికుమార్ నాయక్, కేకే తండా తాజు మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, ఎంసీకేఆర్ యువసేన నాయకులు చందూలాల్ నాయక్, రమేష్ నాయక్, నరేష్ నాయక్, మరియు తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.